సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం ⋮ 16 ⋮ అక్టోబర్ ⋮ 2022

విశాఖ బీచ్ రోడ్డులో సభకు హాజరైన జనం



మహోజ్వల గర్జన



ర్యాలీలో సంఘీభావం తెలుపుతున్న జేఏసీ చైర్మన్ లజపతిరాయ్, స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ రీజినల్ ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి, మంత్రులు బూడి ముత్యాలనాయుడు, అమర్‌నాథ్, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, విడదల రజని, మేరుగ నాగార్జున, జోగి రమేష్, ఎంపీలు ఎంవీవీ , సత్యవతి, మేయర్ హరివెంకటకుమారి, ఎమ్మెల్యేలు కృష్ణదాసు, చెట్టి పాల్గుణ, పుష్ప శ్రీవాణి, జేఏసీ నాయకులు,

ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి చరమగీతం పాడేందుకు వేల అడుగులు కదిలివచ్చాయి. విశాఖ రాజధాని కావాలని కోరుతూ వేల గొంతుకలు తోడై గర్జించాయి. వికేంద్రీకరణకు మద్దతుగా ఒక్కటై నినదించాయి. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇదే సరైన సమయం.. అవకాశాన్ని జారవిడిస్తే ఉండదు భవిష్యత్ అంటూ ఆకాంక్షను వ్యక్తం చేశాయి. ఉత్తరాంధ్ర ద్రోహుల భరతం పట్టి.. భవిష్యత్ తరాలకు ఉన్నతమైన జీవితం ఇవ్వాలని పోరుబాట సాగించాయి. విశాఖపట్నంను రాజధానిగా చేసుకునేందుకు జన ప్రభంజనం తరలివచ్చింది. భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఉప్పెనలా కదిలొచ్చిన ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖగర్జన పేరుతో తమ ఆకాంక్షలను చాటి చెప్పారు. ర్యాలీ మొదలైనప్పటి నుంచి ముగిసే వరకు.. జోరువానలోనూ చెదరని సంకల్పంతో అడుగులో అడుగులు వేశారు. ఇక్కడ ప్రతిధ్వనించిన 'మన రాజధాని..మన విశాఖ' నినాదం దేశవ్యాప్తంగా వినిపించింది. ప్రజల గర్జన ముందు సాగర ఘోష కూడా చిన్నబోయింది. – సాక్షి, విశాఖపట్నం

ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలతో పాటు తూర్పు, కాకినాడ, అమలాపురం జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన జనంతో విశాఖ నగరం జన సంద్రమైంది. ఇతర ప్రాంతాల నుంచి సుమారు 1000 బస్సులు, 500 కార్లు, 500లకు పైగా ఆటోల్లో ప్రజలు విశాఖ గర్జనకు తరలి వచ్చారు. ఒకవైపు జోరు వాన.. మరోవైపు ఉత్తరాంధ్ర ప్రజల గర్జన తోడై.. జై విశాఖ.. జైజై విశాఖ.. అన్న నినాదాలు సింహ నాదమై ప్రతిధ్వనించాయి. విశాఖలోని ఎల్ఐసీ బిల్డింగ్ దగ్గర అంబేడ్కర్ సర్కిల్ నుంచి బీచ్‌రోడ్డులోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు భారీ వర్షంలోనే భారీ ఎత్తున ర్యాలీ చేశారు. దారిపొడవునా



విశాఖ గర్జన వేదికపై ఎంపీ సత్యవతి, మేయర్ హరివెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణిలతో కలిసి మూడు రాజధానులకు సంఘీభావం ప్రకటిస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ఊరూవాడా ఏకమై... ఒక్కటే నినాదమై..

- విశాఖ గర్జనకు పోటెత్తిన జనప్రభంజనం
- ఉత్తరాంధ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎలుగెత్తిన గొంతులు
- వర్షంలోనూ చెదరని సంకల్పం
- 'విశాఖ'కు జై కొట్టిన మూడు ప్రాంతాల నేతలు
- ఉత్తరాంధ్ర ఆకాంక్షను చాటిచెబుతూ భారీ ర్యాలీ



అంబేడ్కర్ జంక్షన్ వద్ద గొడుగులతో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

ర్యాలీకి విశాఖ ప్రజల సంఘీభావం తెలిపారు. విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో ఏర్పాటైన జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ నేతృత్వంలో జరిగిన బహిరంగ సభలో ప్రజా ప్రతినిధులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, న్యాయవాదులు, ప్రజా సంఘాలు, యువజన సంఘాల నేతలు పాల్గొని విశాఖే పరిపాలన రాజధానిగా చేయాలని నినదించారు. అక్కడ వైఎస్సార్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. అనంతరం సర్వమత ప్రార్థనలు చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి కోసం న్యాయంగా చేస్తున్న పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలకాలని కోరారు. ఇప్పటికే మూడు సార్లు మన రాష్ట్రాన్ని విభజించారు. అమరావతే ఏకైక రాజధాని అయితే.. భవిష్యత్‌లోనూ ఈ పరిస్థితి పునరావృతం అవుతుందని హెచ్చరించారు.

గర్జన సాగిందిలా..

'విశాఖ గర్జన' ఉద్యమం శనివారం ఉదయం 9.30 గంటలకు ఎల్ఐసీ భవనం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం దగ్గర నుంచి ప్రారంభమైంది. నాన్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ లజపతిరాయ్, జేఏసీ నాయకులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఉద్యమకారులకు ఆహ్వానం పలికారు. ఉదయం 9.30 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభయ్యాయి. ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్ని తెలియజేస్తూ నృత్యాలు ప్రదర్శించారు. 'విశాఖ గర్జన' ర్యాలీ ప్రారంభించే ముందు ఎల్ఐసీ బిల్డింగ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి జేఏసీ చైర్మన్ లజపతిరాయ్, డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాలనాయుడు, పీడిక రాజన్నదొర, స్పీకర్ తమ్మినేని సీతారాం, టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, మంత్రులు విడదల రజని, గుడివాడ అమర్‌నాథ్, బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్, రోజా, జోగి రమేష్, ధర్మాన ప్రసాదరావు, మేరుగ నాగార్జున, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, భీశెట్టి సత్యవతి నివాళులర్పించారు. అనంతరం 10.30 గంటలకు విశాఖ గర్జన ర్యాలీ ప్రారంభమైంది. వేలాదిగా తరలివచ్చిన జనం అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరారు. అప్పటివరకు తెరిపిచ్చిన వర్షం మళ్లీ ప్రారంభమైంది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ర్యాలీ సాగింది. సుమారుగా వర్షంలోనే రెండున్నర గంటల పాటు ర్యాలీ కొనసాగించారు. ఉదయం 11.45 గంటలకు బీచ్‌రోడ్ లోని వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ వైఎస్సార్ విగ్రహానికి జేఏసీ నేతలతో పాటు పలువురు మంత్రులు నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జేఏసీ సభ్యులతో పాటు పలువురు మంత్రులు ప్రసంగించారు.



ర్యాలీలో అభివాదం చేస్తున్న జేఏసీ చైర్మన్ లజపతిరాయ్



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వై.వి.సుబ్బారెడ్డి, మంత్రులు ముత్యాలనాయుడు, ధర్మాన, రమేష్, నాగార్జున

అమరావతి ఏకైక రాజధాని అయితే మరో ఉద్యమం

జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి కోసం న్యాయంగా చేస్తున్న మా పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలకాలని కోరారు. ఇప్పటికే మూడుసార్లు మన రాష్ట్రాన్ని విభజించారు, మళ్లీ అమరావతే ఏకైక రాజధాని అయితే.. భవిష్యత్‌లోనూ ఈ పరిస్థితి పునరావృతం అవుతుందని హెచ్చరించారు. సభలో జేఏసీ కో–కన్వీనర్ దేవుడు తదితర నేతలతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, బూడి ముత్యాలనాయుడు, కారుమూరి నాగేశ్వరరావు, బుగ్గన రాజేంద్రనాథ్, జోగి రమేష్, ఆర్కే రోజా, మేరుగు నాగార్జున, విడదల రజని, మాజీ మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాస్, కొడాలి నాని, పేర్ని నాని, ధర్మాన కృష్ణదాస్, కురసాల కన్నబాబు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేధావులు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని తమ గళాన్ని వినిపించారు. జోరు వానలోనూ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి.

గర్జన ర్యాలీలో పాల్గొన్నది వీరే..

డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాలనాయుడు, పీడిక రాజన్నదొర, స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కొడాలి నాని, పేర్నినాని, కురసాల కన్నబాబు, ధర్మాన కృష్ణదాస్, బాలరాజు, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు, పెనుమత్స సురేష్, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, కన్నబాబు, అదీప్‌రాజ్, వాసుపల్లి గణేష్‌కుమార్, కంబాల జోగులు, శంబంగి చినఅప్పలనాయుడు, కడుబండ శ్రీనివాసరావు, బొత్స అప్పలనర్సయ్య, భాగ్యలక్ష్మి పాల్గుణ, నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, విశాఖ, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్‌లు సుభద్ర, చిన్నశ్రీను, వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె రాజు, పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్, కార్పొరేషన్ చైర్మన్లు వంగపండు ఉషా, కోలా గురువులు, కాయల వెంకటరెడ్డి, చొక్కాకుల లక్ష్మి, మధుసూదన్‌రావు, జాన్‌వెస్లీ, కుంబా రవిబాబు, నెక్కల నాయుడుబాబు, ఆరిమండ ప్రసాద్‌రావు, శోభాస్వాతీరాణి, పల్లా చినతల్లి, శతకా బుల్లిబాబు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.ఎరెహమాన్, తైనాల విజయ్‌కుమార్, చింతలపూడి వెంకట్రామయ్య, పంచకర్ల రమేష్ బాబు, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కె.సతీష్, సినీనటులు జోగినాయుడు, రమ్యశ్రీ, జేఏసీ కో చైర్మన్ దేముడు మాస్టారు, వీసీ ప్రసాద్‌రెడ్డి, ఉత్తరాంధ్ర జేఏసీ సభ్యులు ప్రొఫెసర్ విజయకుమార్, కొల్లూరి సూర్యనారాయణ, పాల్, బాలమోహన్‌దాస్, షరన్ రాజ్, ఎస్ఎస్ శివశంకర్, డాక్టర్ పి రామారావు, పైలా కృష్ణమోహన్, కొయ్య ప్రసాద్‌రెడ్డి, మంత్రి రాజశేఖర్, శుభశ్రీ, కె.ఈశ్వరరావు, ఇక్బాల్, గంట్ల శ్రీనుబాబు, ముఖ్యనాయకులు అక్కరమాని వెంకట్రావ్, చొక్కాకుల వెంకట్రావ్, రొంగలి జగన్నాథం, జి.వి.రవిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అల్లంపల్లి రాజుబాబు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్లు, మేధావులు, కార్పొరేటర్లు, జెడ్‌పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రులు విడదల రజని, మేరుగ నాగార్జున తదితరులు



గర్జన సభలో సంఘీభావం తెలుపుతున్న అరకు ఎంపీ మాధవి, పాడేరు, రంపచోడవరం ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి, జెడ్పీ, జీసీసీ చైర్‌పర్సన్లు సుభద్ర, స్వాతిరాణి తదితరులు



ర్యాలీలో గిరిజన సంప్రదాయ ప్రదర్శన

ప్రశాంతంగా విశాఖ గర్జన

దొండపర్తి(విశాఖ దక్షిణ): విశాఖ గర్జన ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను తెలియజెప్పేందుకు చేపట్టిన భారీ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఒకవైపు ర్యూట్ మ్యాప్ ప్రకారం ర్యాలీ వెళ్లేలా చూస్తూనే.. మరోవైపు నగర ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ గర్జన కార్యక్రమానికి శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖకు తరలివచ్చారు. వందల సంఖ్యలో కార్లు, ఆటోలు, బస్సులు, ద్విచక్రవాహనాల్లో ప్రజలు విశాఖకు వచ్చే అవకాశం ఉందని నగర పోలీస్ శాఖ ముందుగానే గ్రహించింది. నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ అందుకు అనుగుణంగా ట్రాఫిక్ మార్గదర్శకాలు, సూచనలు జారీ చేశారు. దీంతో పోలీస్ అధికారులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు నిలిపేందుకు నిర్దేశించిన ప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. 1100 మందితో బందోబస్తు కల్పించారు. ప్రజలు సభా స్థలికి చేరుకునే క్రమంలో నగర వాహనచోదకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రతీ ప్రాంతానికి ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేసి వాటి ద్వారా వాహనాలను మళ్లించారు. అంబేడ్కర్ విగ్రహం నుంచి బీచ్‌రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వరకు సుమారు 3.7 కిలోమీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో అడుగడుగునా నిఘా పెట్టారు. బందోబస్తు సిబ్బందితో పాటు 15 రోప్ పార్టీలు, 6 స్పెషల్ పార్టీలు, 3 ఏపీఎస్పీ ప్లటూన్ల పహారాలో ప్రశాంత వాతావరణంలో విశాఖ గర్జన సాగింది.

మాతాశిశు మరణాలు సంభవిస్తే చర్యలు

- విధుల నిర్వహణలో అలసత్వం తగదు
- కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరిక
- అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కార్యకర్తకు 15 రోజుల జీతం నిలిపివేత



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సాక్షి,పాడేరు : మాతాశిశు మరణాలు సంభవిస్తే సంబంధిత వైద్య సిబ్బందిపై చర్యలు తప్పవని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో గెమ్మెలి, ఈదులపాలెం, రూడకోట, కోరుకొండ పీహెచ్‌సీలో పరిధిలో సంభవించిన మాతృ మరణాల నేపథ్యంలో అధికారులతో సమీక్షించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను కలెక్టర్ విచారించారు. గెమ్మెలి పీహెచ్‌సీ పరిధిలో వెదురుపల్లి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఒడ్డుమామిడికి చెందిన గర్భిని మృతిపై వైద్యాధికారులకు సమాచారం ఇవ్వకపోవడంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ మణిలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి 15 రోజుల జీతం నిలుపుదల చేయాలని ఆదేశించారు. ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అంబులెన్సులన్నింటికీ మరమ్మతులు చేపట్టామని, ఎక్కడైనా సమస్య ఉంటే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. రూడకోట పీహెచ్‌సీలో అత్యవసర మందుల కొనుగోలుకు రూ.25వేలు మంజూరు చేసినట్టు చెప్పారు. రూడకోట పీహెచ్‌సీలో నాడు–నేడు పనుల పురోగతిపై సమీక్షించారు. పనుల పర్యవేక్షణ, పీహెచ్‌సీలో మౌలిక సదుపాయాల కల్పనకు తన పర్యవేక్షణలో జిల్లా క్వాలిటీ ఎస్యూరెన్సు కమిటీ ఏర్పాటు చేశామన్నారు. దీనిలో డీఎంహెచ్‌వో, ఏడీఎంహెచ్‌వో, ఇతర వైద్యులు, సిబ్బంది 15 మంది ఉంటారని ఆయన పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైద్యులంతా విధుల్లో చేరాలని సూచించారు. ఆస్పత్రులను ఇకపై తహసీల్దార్లు తనిఖీ చేస్తారని, ఆస్పత్రుల్లో మందుల కొరత ఉంటే తనకు లేదా ఐటీడీఏ పీవో దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.సుజాత, ఏడీఎంహెచ్‌వో డాక్టర్ కె.లీలాప్రసాద్ పాల్గొన్నారు.

పొంగిన వాగులు.. గెడ్డలు




9లో

అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. జిల్లా వ్యాప్తంగా సరాసరి వర్షపాతం 339.4 ఎంఎం, అత్యధికంగా దేవీపట్నంలో 72.4 ఎంఎం, అత్యల్పంగా జి.మాడుగులలో 1.8 ఎంఎం నమోదైంది. జలాశయాల్లోకి భారీగా వరదనీరు చేరుతుండటంతో గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు.

నిర్ణీత సమయంలో నాడు-నేడు పనుల పూర్తి

- జిల్లా విద్యా శాఖాధికారి రమేష్



8లో

రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ.100 కోట్లు

- సీఎం కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్
- జిల్లా అధికారులతో వీడియో సమావేశం



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ సుమిత్ కుమార్

సాక్షి,పాడేరు : జిల్లాలోని రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలకు రూ.100 కోట్లు నిధులు విడుదల చేస్తామని సీఎం కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్ తెలిపారు. శనివారం అమరావతి నుంచి ఆయన కలెక్టర్‌తో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలకు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అవసరమైన రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని 992 డోలిమోతల మారుమూల గ్రామాలు ఉన్నాయన్నారు. రానున్న మూడేళ్లలో రూ.735 కోట్లతో మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ఆర్‌సీపీఎల్ డబ్ల్యూ కింద రూ.38 కోట్లతో రహదారి నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ పనులన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ నివేదించారు. అలాగే ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ కింద రూ.55 కోట్లు నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. వీటిలో రూ.21.39కోట్లతో 24.59 కిలోమీటర్ల రోడ్లు నిర్మాణం, రూ.34.29 కోట్లతో 11 బ్రిడ్జిలు నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో రైతులకు అటవీహక్కు పత్రాలు పంపిణీ వివరాలను కలెక్టర్ నివేదించారు. ఈ సమావేశంలో డీఈవో డాక్టర్ పి.రమేష్, గిరిజన సంక్షేమ డీడీ ఐ.కొండలరావు, ఈఈలు డీవీఆర్ఎం రాజు, వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఈఈ లావణ్య కుమార్ పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్

Education

■ One Sitting : Degree (all) PG (all), BBA, BCA, MBA, MCA, BLiSC, BSC (Nurs), BSC (Agr), Diploma, B.Tech, M.Tech, D.Pharmacy, B.Pharmacy, BE.d., B.P.Ed., From UGE Recgn. UMV elegible for all govt jobs and further students. Ph : 83417 74299 [V-778204]

■ B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, Diploma, B.Tech, M.Tech, MBA, MCA, LLB, DMLT, BTP, BAMS, BHMS Admissions done with Pass Gurantee, One Sitting also available. Ph : 76720 08595, 79972 96796 [V-11292]

■ Govt University లో Online Degree, PG, PG Diploma Admissions జరుగుచున్నవి. Onesitting Degree Available. Eligible for All Govt Jobs. Ph : 79972 96796 [V-791858]

■ డిగ్రీ, PG, MBA, MCA, డిగ్రీ రెగ్యులర్ చదివిన డిస్‌కంటిన్యూ లేదా ఫెయిలైన సబ్జెక్ట్స్ A.U. డిస్టెన్స్ ద్వారా ఒకే సం॥ పూర్తి చేసుకొనే అవకాశం. 10th, ఇంటర్, ఒన్‌సిట్టింగ్ 100% పాస్. ఫోన్ : 77801 72539, 98852 21640 [V- 5241]

COACHING

■ GATE EXAM - 2023 / 2024 ONLINE Coaching With Study Material and Practice Tests. First 50 Students Will Get 50% Fees Discount. Vishwa estd.2005 by IIT Alumni. For Registrations. Contact : (044) 22501245, 63742 44262. [N-1168239]

HOME TUTIONS

■ "AIMS Home Tuitions" LKG-XII (ICSE / CBSE / SSC) Inter (MPC / Bi.PC / MEC) IIT-JEE / NEET / B.Tech (All Br.) / Diploma / MBBS / CA-CPT. Ph : 92475 18007 [V- 1523]

■ S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3348]

■ MEDICAL-PG ANES 53 L, PAED 1.05 L, G.MED 1.5 L, G.SUR 80 L, OBG 1.40 L & etc, in very low package 3 installments. Cont immediately 8105365900, 9390755100. [H-784884]

TUTIONS

■ BE / B.tech / Polytechnic / B.Sc / MCA / MBA / Inter / B.Com / SSC / CBSE / Accounts, C, C++, JAVA, Paython, Spoken English, Hindi. Ph : 93470 46459 [V- 984]

Real Estate

■ గుంటూరుసిటీ, గోరంట్ల, లాం, JKCరోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య మరియు అన్ని వెంచర్ల లో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-5417]

CONSTRUCTIONS

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. నీళ్ళ బోర్ నుండి గృహప్రవేశం దాకా సీలింగ్, పుట్టీ అన్నిటితో కలిపి. ఫోన్ : 97055 85003 [V- 5258]

FLAT FOR SALE

■ కొత్త 3 BHK & 2 BHK ఫ్లాట్స్ గాజువాక హైవే, వేపగుంట, వడ్లపూడి లలో అతి తక్కువ ధరలకు – బిల్డర్. ఫోన్ : 89779 99861, 95507 92290 [V-1515]

■ 1035 Sft. 2 BHK at NRI College Boyapalem, Visakhapatnam with immediate Rental. Rs. 8280/- Per Month. Cont : 98495 29696 [V- 791909]

■ 2 BHK Flat 900 sft. Group House, 2nd Floor Srimahalakshmi Nilayam, Resavanipalem, Stoppers Stop Back side VIP Road. Ph : 98489 53882, 72593 01390 [V- 9754]

■ Super Deluxe 3 BHK 1800 Sft. Fully Furnished west facing Flat for sale Balaji Nagar, Siripuram. Contact : 99898 79797 [V- 791247]

■ New 2 BHK Deluxe flat for sale Opp : Nelamma Vepachettu (Kuncha residency) 3rd Floor Lift Facility Available. Ph : 88856 12529 [V- 791249]

■ 920 Sft 2 BHK సెమీ ఫర్నిష్డ్ న్యూ ఫ్లాట్స్ రెడీ ఫర్ సేల్ సరసమైన ధరలలో లభించును. వెస్ట్ ఫేస్, Y జంక్షన్ గంగవరం పోర్ట్ రోడ్డు, పాత గాజువాక, Two lifts. ఫోన్ : 80746 87749 [V- 778201]

■ 2,3 BHK Deluxe Flats for Sale, Putty Lift, Carparking, Generator PM Palem, 2nd bus Stop, VSP. Ph : 95025 99998 [V-5227]

■ సుజాతనగర్ BRTS మెయిన్‌రోడ్ నుండి 1 కి.మీ.లో అండర్ కనస్ట్రక్షన్‌లో ఉన్న 850 E/F, 815 N/F, 685 E/F Sft ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర : 92463 22234, 80197 32899 [V-1177]

■ 2 BHK 1150 Sft @ Satyam Jn, Near Highway East and West Facing With World Class Facilities. Ph : 98566 31234, 98566 21234 [V-594]

■ 3 BHK 1780 Sft 1680 Sft @ Yendada East and West and North Facing Ready to Move. Ph : 98566 31234, 98566 21234 [V-596]

■ 3 BHK 1750 Sft N/F Flats Nr Saradapetam, Chinnamusidiwada Each Floor 1 Flat 5 Floors, UDS 53.5 Sq.y 60 ft Road. Ph : 79952 23333, 98853 16173 [V-946]

■ విశాఖపట్నం, PM పాలెం, YSR స్టేడియం 6వ గేటు దగ్గర ASR లే అవుట్‌లో, 3BHK, 1505 Sft., ఫస్ట్‌ఫ్లోర్ ఫ్లాట్ కార్ పార్కింగ్ & జనరేటర్ సౌకర్యంతో అమ్మకం. ✆ : 63009 58545, 80085 64954 [R-242]

■ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ 2 bhk, 970 sft పూడిమడక రోడ్ HP పెట్రోల్‌బంక్ దగ్గర, అచ్యుతాపురం 5ఫ్లోర్స్. 5 ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. 8074141776 [G-5347]

■ 2BHK,1050 sft, Eastf, 6yrs, 2/5floor, Pmpalem, 36 lakhs, Lift, Carpark, Genset. Ph. 9703033057 [HA-05636]

■ Launching offer 3500/Sft + 3.5L emnities, for luxury Gated Community apartment in tagarapuvalsa, Opp Avanthi enngineering college, vizag. Cont: 8801526321 [G-5379]

FOR SALE

■ 686 Sq. yards Beach Road Facing very near to Novotel Hotel, Bheemili for sale. Cont : 97041 14197 [V- 791961]

■ Agricultural lands of 7 acres adjacent to 30 feet Thar road (80 feet master plan road) and 1.5 acres of land adjacent to proposed 100 feet master plan road at Bheemanadora palem, Anandapuram. Contact: 7760654466 [WB-34070]

HOUSE FOR SALE

■ పెందుర్తి, అక్కిరెడ్డి పాలెం 127 చ॥గ॥ 2 B/R రెడీటు ఆక్యుపై, కార్ పార్కింగ్ & 140 చ॥గ॥ G+1 కట్టి ఇవ్వబడును. S/F 30' రోడ్, లోన్ సౌకర్యం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 791239]

■ Kancharapalem Nr. NH-5, NE Corner 9 BHK & 3 Shops, 222 Sq. Yds (Car & Bike Parking) 2 Floors + Pent House, 40 Feet Road. Ph : 93931 01278, 91828 23088 [V- 791246]

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 98480 39898, 63029 64854 [V-780414]

■ House for sale 565 Sq.yds 10,000 Sft Madhavadhara VUDA Colony, A to Z Real Estate Consultancy. Ph : 95421 56666 [V- 3349]

■ ఇండిపెండెంట్ ఇళ్లులు 55 లక్షల నుంచి, గ్రూప్‌హౌస్ Flats 20 లక్షల నుంచి, Open Plots 4 లక్షల నుంచి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం సిటీలకు సమీపంలో (సైట్స్ ఓనర్). సెల్ : 83744 82518, 76619 73283 [V- 1322]

■ గోపాలపట్నం, యల్లపువాని పాలెం 150 గజాలలో ఇల్లు కట్టి అమ్మబడును. నార్త్ & సౌత్ ఫేసింగ్, లోన్ సౌకర్యం కలదు. 30 అ॥ రోడ్డు & కాంపౌండ్ వాల్. ఫోన్ : 82473 55020, 90807 63424 [V-2000]

LAND FOR SALE

■ R.తాళ్ళవలస పెట్రోల్ బంకు ఎదురుగా దొరతోట వెళ్ళే తారు రోడ్డుకి ఆనుకొని కమర్షియల్ స్థలం 1000 గ॥ 400గ॥ E.F., Rs.30 వేలు గ॥. సంప్ర: 9989533457 [P-1222431]

LONG LEASE

■ Luxurious fully furnished flat for Long Lease for 10 Years for 10 lakhs with monthly 10,000/- INR Returns in Madhurawada Near D-Mart. Ph : 78010 52347 [V-5275]

PLOT FOR SALE

■ Atchutapuram 200 ft main road facing VMRDA New Layout Plots or individual house for sale. Opening offer 15000/- per yard. Ph : 78426 23897 [V-1545]

■ New VMRDA Plots NH facing Anandapuram, Sontyam, R.Tallavalasa, Thagarapuvalasa "Y" Jn. & Jonnada Jn. Direct NH facing. Ph : 99897 73031 [V- 9755]

■ తగరపువలస Y- జంక్షన్ డైరెక్ట్ నేషనల్ హైవే ఫేసింగ్ లోన్ సదుపాయం కలదు. VMRDA అప్రూవ్ సంప్రదించండి. ఫోన్ : 94406 01463, 80997 77156 [V-5266]

■ గుర్ల హైవేకి 300 మీటర్ల దూరంలో 100 గజాలు, రూ.5,00,000/-. కేవలం రూ.3,20,000/- చెల్లించి మిగతాది నెలకి రూ. 15,000/- చొప్పున కట్టుకోవచ్చు. ఫోన్ : 91103 20789 [V-1520]

■ ఎక్స్‌ప్రెస్ హైవే కొంత్యాం జం॥కి 300 గ॥ల దూరంలో 200 అ॥ రోడ్‌కు ఆనుకొని రామలింగేశ్వర లేఔట్‌లో 800 చ॥గ॥ స్థలం N/F, BT తార్ రోడ్డుకి ఆనుకొని కలదు. ఫోన్ : 99634 75798 [V- 2298]

■ గండవరం రెవిన్యూ పద్మనాభం (మం) కొత్తకొవ్వాడ గ్రామం. హైస్కూల్ దగ్గరలో DTCP లే అవుట్ నందు N/W కార్నర్ 266 చ॥గ॥ అమ్మకమునకు కలదు. ఫోన్ : 94941 19636, 73867 97500 [V- 791243]

■ Spot Registration VMRDA & RERA Approved Plots sale at Santhapeta, Nr. Kothavalasa with All good world Class Amminities. Ph : 99492 33989 [V- 791952]

■ 2లక్షలకే 50 వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 5 లక్షలకే వుడా ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 791844]

■ 8 లక్షలకే 240 గ॥ ఫామ్ హౌస్ స్థలం 18 శ్రీగంధం మొక్కలు (90 లక్షల ఆదాయం)తో విశాఖ సిటీకి 40 కి.మీ. వేపాడలో 200 ఎకరాల్లో శాండిల్ వుడ్ ప్రాజెక్ట్‌లో ప్లాట్లు అమ్మకం, దసరా ప్రత్యేక ఆఫర్ ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : R.K. ఫోన్ : 99129 18899 [V- 2262]

■ దీపావళి బంపర్ ఆఫర్ రాజమండ్రిలో ఇండివిడ్యువల్స్, డూప్లెక్స్‌లు, విల్లాలు, ఓపెన్‌ప్లాట్లు మరియు అపార్ట్‌మెంట్స్ గ్రూప్ హౌస్‌లు అతి తక్కువ ధరలో మా పర్యవేక్షణలో కట్టించి ఇవ్వగలము. "అగ్రిమెంట్ చేసుకునే ప్రతి ఒక్క కస్టమర్‌కి" ఎలక్ట్రికల్ బైక్ గిఫ్టుగా ఇవ్వబడును. 80% లోను సదుపాయంకలదు. ఈ ఆఫర్ దీపావళి వరకు మాత్రమే. ✆ : 84999 69606, 63030 35126 [R-5302]

■ Vizag, Sabbavaram, Gollapalli Village Terracon Royal Gated Community 1st phase, North Facing 273sq yards, Plot No. 92 is for sale ✆ : 95159 71353 [R-1496]

SITE FOR SALE

■ 1 ఎకరం 60 సెంట్లు Land 2 Bed room గెస్ట్‌హౌస్‌తో కలిపి అమ్మకానికి కలదు. Including కాంపౌండ్ వాల్ E/F, మోటార్ సదుపాయం ఉంది. Location - అలమండ సంత హైవే ప్రక్కన. ఫోన్ : 94404 31853 [V- 791787]

■ 534 Sqy. (60'x80' size) Plot for sale @ Pulagalipalem Village in Pendurthi (M) on Juttada Road. Ph : 95733 20590 [V- 8338]

■ విజయనగరంలో ఇంటి స్థలములు, ఉడా లే అవుట్ స్థలములు, శ్రీగంధం మొక్కల స్థలములు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, ఇండ్లు, హైవే ప్రక్కన స్థలములు, వ్యవసాయ భూములు కావలసినవారు సం॥ప్ర॥ రమేష్, ఆరిలోవ, విశాఖపట్నం 8331915588 [S-1217395]

RENT

■ High floor 3 BHK, with spectacular view, available for immediate rental in Sriram Panorama towers, Yendada, Fully furnishedwith all gated community facilities. Contact: 9848464137 [HA-34914]

TO - LET

■ విశాఖపట్నం : రామాటాకీస్ వద్ద ట్రిపుల్ బెడ్ రూం ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించాల్సిన నంబర్ : 70369 58126 [V-1528]

■ Gated 2000 sq.ft 4Bhk 4 bat Parks full CupBoards near VIMS Hosp NH-16 Call: 9494484488. [WB-30960]

WATER PROOFING

■ P.S. Water Proofing Solutions. Slab Leakages, Bathroom floor Leakages, pest Control, all bulding Water Proofing Solutions. Ph : 98484 79406, 80084 55377 [V- 780460]

Services

ASTROLOGY

■ శ్రీ సమ్మక్క సారక్క దైవశక్తితో ఉచితంగా జ్యోతిష్యం చెప్పబడును. ప్రేమ, పెళ్ళి, విద్య, ఉద్యోగం, వ్యాపారం, భార్య భర్తల గొడవలు, సంతానం, ఆరోగ్యం, నాగదోషం, స్త్రీ, పురుషుల వశీకరణం, అన్ని సమస్యలకు 100% ఫోన్‌లోనే పరిష్కారం. 9177077712 [G-700]

BUSINESS OFFER

■ BIG FUNDS against Lap,Viable Projects, NPA,BindingProperties,Industries,InstitutionsSickUnits&Takeover.9733522923,mail:vanguardoverseasgroups@gmail.com [HA-27718]

■ "జీరో" పెట్టుబడితో "జీరో టు హీరో" అయ్యే అవకాశం మీకు మీరే సొంతంగా అర్థంచేసు కొన్నవారికి పద్ధతి ప్రకారం ఇచ్చే / వచ్చే ఆదాయం కావాలంటే మీపేరు, మీఊరు వాట్సాప్ చేయగలరు. 63001 72408 [V- 1543]

■ త్రీ/ఫ కాంట్రాక్ట్ పద్ధతిలో రూ. 1 లక్ష నుండి పెట్టుబడితో, కెమికల్ ఫ్రీ100% కోల్డ్ ప్రెస్డ్ వంట నూనెల తయారు పరిశ్రమ/ ఈ కామర్స్ స్టాక్ & డెలివరీ పాయింట్ నిర్వహించండి! ప్రతినెల ఫిక్స్‌డ్ జీతం + 3 సం॥లు ప్రాఫిట్ షేరింగ్ పొందండి ! 7013544075 / 7386036562 [H-776457]

■ Hostel & Partime Job - Monthly 4,500/- Hostel Fee, Food, Accommodation & Partime Job Earn 1k - 30k per month by working in Hostel in free time - 9063389223. [HA-8918]

■ We Provide BG/LC/SBLC Soverin Bond fin, Solar Plants, Pharmacy, NPA Big Investment Proj. Copper Scrap buy we supply Coal. 8712354900. [HA-14546]

CATERING

■ ఓన్లీ వెజ్ కేటరింగ్, ఆంధ్రా పిండివంటలు, పచ్చళ్ళు, పొడులు, చెక్కలు, చేగోడీలు. ఆశ్రిత కేటరింగ్, పి.యం.పాలెం, వైజాగ్. డోర్ డెలివరీ కలదు. ఫోన్ : 80748 19770 [V- 393]

FOOD

■ మీల్స్ రెడీ 9 am పార్సిల్ కాళింగ రెస్టారెంట్. Hotel Karanths Opp : రైల్వే రిజర్వేషన్ కౌంటర్, విశాఖపట్నం. ఫోన్ : 87909 85005 [V-791856]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 980]

HOSTEL

■ కొండవీటు అకాడమి & జెట్టి సూర్యనారాయణమ్మ సాయిబాబారెడ్డి గార్ల వసతి గృహము, VJA, పేద విద్యార్థులకు తక్కువ అద్దెతో విద్యాసంస్థ లకు దగ్గరగా హాస్టల్ కలదు. ✆ 95504 92782. [B-1166278]

HEALTH CARE

■ డాక్టర్ బాలాజీ చౌదరి (హోలిస్టిక్ చికిత్స) Ex.HOD నారాయణ మెడికల్ కాలేజ్, కీళ్ళు, నడుం నొప్పి, వాపు, బలహీనత, Joint Pain Arthritis, Rheumatoid Arthritis, Ankylosing Spondylitis, Lupus (SLE), Sclerodema, Gout, Psoritic Arthritis Vasculitis, KGH ఓ.పీ గేట్ ఎదురుగా, పంచవటి మెడికల్. ఫీజ్ రూ.500/-, వైజాగ్ : ప్రతీ సోమవారం నుండి గురువారం. ఫోన్: 94907 25675 [V- 791959]

■ HOPE క్లినిక్ – త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. జాయింట్ పెయిన్స్, ఆస్తమా, వెయిట్ లాస్ కొరకు సంప్ర : 75690 93166 [V- 1544]

■ పక్షవాతము చికిత్స పసరు మందు నెల్లూరు జిల్లా నందు పక్షవాతం, నరాల బలహీనత, మూర్ఛ, నడుము, మెడ, మోకాళ్ళు, మణికట్టు నొప్పులకు మందు ఉచితంగా ఇవ్వబడును. 89198 65981. [NA-2759]

HOMOEOPATHY

■ రాజా హోమియో క్లినిక్ : డా॥ రాజా సురేష్‌గారి కుమార్తె, డాక్టర్ రాజా నర్మద మానస, MD (Hom), MA (PSY), గారిచే క్లినిక్ తిరిగి ప్రారంభించబడింది. ద్వారకానగర్ టైమింగ్స్ : 9.30 am to 10.30 am వరకు. దండుబజార్ టైమింగ్స్ : 11 am నుంచి 1.00 pm మరియు సాయంత్రం : 5.30 నుంచి 8 pm వరకు. సంప్రదించండి. Ph : 98484 66760, 90368 77177, 0891-2569807 [V-1439]

MARRIGE SERVICE

■ ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కమ్మ, కాపు మరియు అన్ని కులముల వారికి (1st or 2nd) వివాహ సంబంధాలు చూడబడును. (software, Doctor, Aborad Matches Also). మంచి biodata ఉన్నవారు మాత్రమే సంప్రదించండి. ముందుగా ఎటువంటి ఫీజు అవసరం లేదు. ఫోన్ : 89776 36484 [V- 9757]

OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791957]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 791958]

OLD A/C BUYING

■ More Value : Any condition Old A/C up to 5,000/- below 5 yr. A/C 6,000/- to 12,000/- Scrap A/C 2,500/- to 3,000/- all brands and all types of A/Cs, Refrigerators & Washing Machines Buying. అన్ని కంపెనీల ఏసీలు, ఫ్రిడ్జిలు, వాషింగ్ మిషన్లు కొనబడును. Ph : 95509 53369 [V- 791912]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1513]

■ శ్రీ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-1512]

■ (స్వచ్ఛభారత్ సెప్టిక్ క్లీన్) హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 99883 39490, 91829 10245 [V-770450]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791910]

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేరు చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5271]

WATTER BOTTLE FOR SALE

■ 200 ML, 500 ML, 1 లీటర్ ఖాళీ వాటర్‌బాటిల్స్, 1 to 5 కేజీల పెట్‌జార్స్ అమ్మబడును. దాక్షాయనీ ఎంటర్‌ప్రైజెస్, సబ్బవరం, విశాఖపట్నం. సంప్ర : 92466 73359 [V- 791902]

Wanted

■ Free Bank Job Mela : No Exam no Fee Free Bank Product Training Free Placement, Below 25 years age Female Degree Candidates, Food and Acomidation Free. Plz Send me CV @ Watsapp : 98858 45558 [V-1142901]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి, పార్ట్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ ప్రతి రోజూ రూ. 500 నుండి రూ. 600 వరకు సంపాదించే అవకాశం. డైలీ పేమెంట్స్, ఫ్రీ బుక్‌లెట్ కొరకు సంప్ర : 9985782069. [A-3026]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000– 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 9059509586 [G-782268]

■ NRI ల తల్లిదండ్రులను మరియు వృద్ధులను వారి ఇంటివద్దనే వుంటూ వారి అన్ని పనులను చూసుకొనుటకు, కేర్‌టేకర్స్, ఆయాలు, హెల్పర్లు కావలెను. Sal : 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-510]

■ Wanted Female Receptionist & Supporting Staff with 10th / Inter & Aaya to work in a clinic. Madhurawada Cont : 79897 12898, 79899 32178 [V- 9756]

■ Wanted Bussines Partner only Commission, No loss we are supplying MNC, Companyes (Sugar, Oil, Rice etc.) Cond. App. Ph : 99850 79629 [V- 791820]

■ మద్రిపాలెం మా సంస్థ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ -2, Sal : 6,000/- to 12,000/. Qlf : 10th to Degree (పెళ్లి అయినవారికి ప్రాధాన్యత). ఫోన్ : 99482 86429 [V- 791828]

■ Office admin Managers కావలెను. Qlf : Degree, Salary : 10,000/- only Female. Cont : 79898 59705, 88859 25522 [V- 986]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్టు (M), రూమ్‌బాయ్ (M) / హౌస్‌కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V- 2007]

■ Wanted Tele Callers 7 Nos Only Ladies. Location : MVP Colony. Ph : 94934 24928 [V- 5237]

■ Wanted Hindi Teachers to Teach 6th to 10th, Salary Negotiable, Bhavisya E.M.School, Poorna Market, Opp. Chandu Sweets. Ph : 90006 58421 [V- 791908]

■ Wanted Social and Telugu Teachers to Teach classes from 1 to 5th (EM) Salary : Nego. Cont : Sri Gayatri Vidyanilayam, Maddilapalem. Ph : 63012 20532, 92466 12798 [V- 9758]

■ సెక్యూరిటీ గార్డులు, టెలీకాలర్స్, ఫీల్డ్ సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్ క్లీనింగ్ పనివారు కావలెను. RSR జగదాంబ – CMR రోడ్, వైజాగ్. ఫోన్ : 77029 59468, 87904 11889 [V-196]

■ ఫంక్షన్‌హాల్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ (ఆడమనిషి) కావలెను. మరియు గుమస్తా పనిచేయుటకు PM పాలెం కాలనీ, మధురవాడలలో నివాసం ఉంటున్నవారు మాత్రమే సంప్ర : రిటైర్డ్ అయిన వారికి ప్రాధాన్యత : 94918 35097, 99899 25097 [V-1536]

■ రిసెప్షనిస్ట్ అర్జెంట్‌గా కావలెను. ఫుల్ టైం / పార్ట్ టైం. శాలరీ నెగోషియబుల్. మద్దిలపాలెం మరియు హెచ్.బి.కాలనీలో పనిచేయుటకు వంట మనిషి కావలెను. ఫోన్ : 88175 04311 [V-1514]

■ Wanted Telecallers (Female) For Digital Media Promotion Company Qlf : Any Degree / B.Tech Age : 23 to 30yrs Exp. Min One yr. Sal : 10k to 25k + incentives. Ph : 74164 05599, 99859 27377 [V-791956]

■ అనకాపల్లి, యలమంచిలి, పరవాడ, అచ్యుతాపురంలో గల ITI ఇనిస్టిట్యూషన్స్‌లో జాబ్ చేయుటకు ప్రిన్సిపాల్స్, టీచర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, టెలీకాలర్స్ Male / Female కావలెను. Qlf : డిగ్రీ, డిప్లొమో, బి.టెక్. ఫోన్ : 70320 15042, 98498 46814 [V-749923]

■ Camliqa కంపెనీల నందు బ్యూటీ ప్రొడక్ట్స్ డోర్ టు డోర్ సేల్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. Age : 18-35, Exp : No, Qlf : 10th Pass, శాలరీ + అలవెన్స్ ఇన్సెంటివ్స్ + కమీషన్. ఫోన్ : 96767 58943, 92904 38943 [V-5273]

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (F), కంప్యూటర్ ఆపరేటర్ (F) & టెలికాలర్స్ (F) కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 99491 29054 [V-1713]

■ Encash valuable time into good income part time of full time and any time work. Financail freedom / time freedom. Details... Ph : 94932 44471, 93969 72239 [V-1714]

■ రియల్‌ఎస్టేట్ సీనియర్ మార్కెటింగ్ లీడర్స్, వైస్ ప్రెసిడెంట్స్, సీనియర్ జనరల్ మేనేజర్స్ అర్జంటుగా కావలెను. జీతం : 15 వేలు – 20 వేలు + ఇన్సెంటివ్స్. ఫోన్ : 70951 13789, 70938 19880 [V-9744]

■ నిరుద్యోగులకు సువర్ణావకాశం : జీవితంలో స్థిరపడాలంటే అధిక ఆదాయం పొందడానికి ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్, చీఫ్ మార్కెటింగ్ మేనేజర్స్, వయసు – 35+, Rtd. Govt & Pvt. ఇన్సూరెన్స్ 3 సం॥ అనుభవం, జీతం + ఇన్సెంటివ్స్ మీ అర్హతను బట్టి గ్రేడింగ్, ఆదేరోజు ఇంటర్వ్యూలో నిర్ణయిస్తాం. ఫోన్ : 99854 61280 / 83339 69355 [V- 587]

■ Job Offers for Retired / VRS with PF, ESI, Salary, Pension and More. Contact : 79894 73891 [V-11290]

■ ** ₹ 2000/- GST లైసెన్స్‌తో ఫైనాన్స్/ కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజూ ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయీస్‌కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్, ✆ : 73823 72672 ** [R-803]

■ ప్రముఖ ఛానల్‌లో పనిచేయుటకు జిల్లాల వారిగా మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, యాంకర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సం॥ ✆ 81878 91845. [O-786229]

■ ఫ్లాష్... ఫ్లాష్...Harisree Housing Pvt Ltd లో పనిచేయుటకు కోర్, MLM, రియల్ ఎస్టేట్ లీడర్స్, టెలి కాలర్స్ కావలెను. 83674 65555. [T-8244]

■ Wanted Male Vice Principal, Marketing incharges, and Marketing Team Leaders. Salary Upto Rs.16,000/- Qualification Any Degree Job Location: Vizag & Gajuwaka. Contact: 8008557071, 8008556073 [G-3651]

■ ప్రముఖ బ్యాంక్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం : NAD పెదవాల్తేరు, అక్కయ్యపాలెం (జనరల్), MVP Colony కూర్మన్నపాలెం (నైట్) సంప్ర. ✆ 91826 46763 [B-539]

■ త్రివేణీ హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోవడానికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. ఏజెంట్స్ కమీషన్. 3K. Ph: 7569955551, 9848571888 [H-784903]

■ ప్రహన్య బేబీకేర్ ఇంటి వద్ద ఉండి పిల్లలను, వృద్ధులను చూసుకోవడానికి, పనివారు కావలెను. జీతం: 15–20 వేలు, హైదరాబాద్. 9533909627, 9494071023 [H-784677]

■ విశాఖపట్నంలో వన్ మంత్ ఫ్రీ ట్రైనింగ్ అండ్ జాబ్ అవకాశం. జీతం 10-15k. ఫోన్: 9618479791. [HA-05596]

■ Wanted Good Looking Females Good Communication Skills To Work Indoor Premises For A Reputed Co.: 7660938748, 7293119999. [H-778769]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులుఅర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్‌బాయ్స్, నర్సులు, వంటవారు RMP Dr, Q: 5th-డిగ్రీ. 10-30వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd. Ph: 7995365999 [HA-564]

■ Wanted 1.Accountent. 2. Branch Manager for Tiles mart@Vizag ph:-7036666238. [HA-90189]

■ విరూపాక్ష హస్తకళల షాపులో పని చేయుటకు ఆడ, మగ, హెల్పర్స్ కావలెను. సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రక్కన, హోటల్ దసపల్లా కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం ✆ 94409 90985 [B-527]

■ ఉత్తరాంధ్రలోని అన్ని మండలాల్లో మా గెడనిన్సెలు (లీడర్స్), గెడవిటీలో ఫ్రాంఛైజీలో ఇవ్వబడును. ఫీల్డ్ వర్కర్స్, సూపర్ వైజర్స్, డ్రైవర్స్, బైక్ + ఆండ్రాయిడ్ ఫోన్ కలిగినవారు కావలెను. సెల్: 9014931550, 8919156081 [S-1190910]

■ CAREER OPPORTUNITIES: Upcoming business boutique hotel in Sheelanagar, Vizag is inviting applications for all level of staffs. apply in confidence to career.signaturehotels@gmail.com 78936 48360(whatsapp) [G-5381]

■ గుంటూరు దగ్గర గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ తెలిసిన జూనియర్ లాయర్స్ మరియు డ్రైవర్స్ కావలెను. 9346928964 /8106719134 [G-790829]

■ వైజాగ్ NAD జంక్షన్‌లోని మెజెస్టిక్ రెస్టారెంట్ & బార్‌లో పనిచేయుటకు కుక్స్/ Asst Cooks / హెల్పర్స్ / సప్లయర్స్ లేడీ కంప్యూటర్ ఆపరేటర్ (అకౌంట్స్) సెక్యూరిటిగార్డ్స్ కావలెను. 8143917289 [G-117]

■ Wanted retired employees, Ex Serivcemens M&F in banking sector as agents, advisors age 30-80years ph no: 8106307015 [G-5378]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పారదర్శకం.. సక్రమంగా భూ సర్వే

జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాసరావు



పర్తపుట్టులో భూ సర్వేను పరిశీలిస్తున్న జేసీ శివశ్రీనివాసరావు..

పెదబయలు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వే కార్యక్రమం సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసరావు అన్నారు. మండలంలో గల అడుగులపుట్టు పంచాయితీ తరంగులు, సంపంగిపుట్టు గ్రామాల్లో జరుగుతున్న భూ సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. పాత మదర్ రికార్డు ఆధారంగా భూ సర్వేను చేపట్టాలని, రెండు గ్రామాల మధ్య విభేదాలు లేకుండా భూ సర్వే నిర్వహించాలని సూచించారు. తురంగుల, సంపంగిపుట్టు గ్రామాల్లో ఒరిజినల్ రికార్డులు లేకుండా భూ సర్వే చేపట్టిన రెవెన్యూ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒరిజినల్ రికార్డు లేకుండా సర్వే వద్దని సూచించారు.

విద్యార్థులు సాంకేతికంగా ఎదగాలి..

గిరిజన విద్యార్థులు సాంకేతిక పరంగా ఎదగాలని జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాసరావు సూచించారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో అటల్ ఇనోవేషన్ ద్వారా అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 10 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ప్రారంభించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఏటీడబ్ల్యూవో స్వర్ణలత,హెచ్‌ఎం పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా సమగ్ర భూ సర్వే

ముంచంగిపుట్టు: ఏనుగురాయి పంచాయతీ పర్తపుట్టు, జర్జుల పంచాయితీ కడింగుబీరు గ్రామాల్లో డ్రోన్లతో జరుగుతున్న భూ సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ భూ రీసర్వేను నిష్పక్షపాతంగా నిర్వహిస్తామన్నారు.గ్రామాల సరిహద్దులు, రైతుల, ప్రభుత్వ భూములు గుర్తిస్తూ సర్వేను చేయాలని సిబ్బందికి సూచించారు. రైతుల సమక్షంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్వే చేపట్టాలన్నారు. భూ సమస్యల నివారణకు రీ సర్వే చేస్తున్నామన్నారు. సర్వేలో రెవెన్యూ సిబ్బంది గ్రామ సరిహద్దులు, గ్రామ కంట భూమి సరిహద్దులపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆర్ఐలు రవికుమార్, మోహన్‌రావు, వీఆర్‌వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో నాడు-నేడు పనుల పూర్తి

జిల్లా విద్యాశాఖాధికారి రమేష్

పెదబయలు: నాడు– నేడు ద్వారా పథకంలో మంజూరైన పాఠశాల భవనాల పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ పి.రమేష్ ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో నాడు–నేడు రెండో దశ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించడమే కాకుండా సకాలంలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు చెందిన హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సీఆర్పీలు, ఎంపీడీవో దిగ్గిస్, ఎంఈవోలు సింహాచలం, చెల్లయ్య, ఏఈఈలు రాము, జబ్బర్, డీఆర్పీ ఎంఎస్ఎల్‌పాత్రుడు, ప్రిన్సిపాల్ శంకరరావు పాల్గొన్నారు.

తల్లి మందలించిందని కుమార్తె ఆత్మహత్య



చంద్రకళ(ఫైల్)

చింతపల్లి: మండలంలో బలపం పంచాయతీ కప్పుగొందికి చెందిన గిరిజన యువతిని తల్లి మందలించింది. దాంతో మనస్తాపం చెందిన ఆమె క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. గ్రామానికి చెందిన కందుల చంద్రకళ (22) సెల్‌ఫోన్లో ఎక్కువగా మాట్లాడుతోంది. దీంతో తల్లి వరహాలమ్మ కొంతకాలంగా మందలిస్తోంది. శనివారం కూడా ఫోన్లో ఎక్కువగా మాట్లాడటంతో హెచ్చరించింది. దీంతో మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఉంచిన క్రిమిసంహారక మందు తాగింది. తల్లిదండ్రులు గమనించి వెంటనే లోతుగెడ్డ పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ నుంచి చింతపల్లి సీహెచ్‌సీకి తరలించగా మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని అన్నవరం ఎస్ఐ సాయికుమార్ తెలిపారు.

అవినీతి ఆరోపణలపై విచారణకు కమిటీ

చింతూరు: వైఎస్సార్ క్రాంతిపథంలో గతంలో జరిగిన లావాదేవీలకు సంబంధించి వచ్చిన అవినీతి ఆరోపణలపై డీఆర్‌డీఏ పీడీ మురళి నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. తమకు సంబంధం లేకుండా తమ పేర్లతో గతంలో సీసీ, బుక్ కీపర్లు బ్యాంకుల్లో సొమ్ములు తీసుకున్నారంటూ ఇటీవల ఎర్రంపేట, రత్నాపురం, అల్లిగూడెంకు చెందిన మహిళా సమాఖ్య సభ్యులు ఐటీడీఏ పీవో రామశేషుకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన తదుపరి చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీని ఆదేశించారు. ఈ మేరకు వైఎస్సార్ క్రాంతిపథం పాడేరు డీపీఎం వైకుంఠరావు, కిలో దసో, రఘునాథ్, రాజుబాబులతో కూడిన విచారణ కమిటీ ఏర్పాటు చేస్తూ పీడీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 21 నుంచి 25లోగా విచారణ జరిపి 25న నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశాల్లో పేర్కొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న యువకుడు

చింతపల్లి రూరల్: కుటుంబ కలహాల కారణంగా చింతపల్లికి చెందిన యువకుడు శనివారం ఆత్మహత్యకు యత్నించాడు. గ్రామానికి చెందిన బానం సాయి(22) తన శరీరంపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. స్థానికులు వెంటనే అప్రమత్తమై మంటలార్పి బాధితుడిని చింతపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ మహ్మద్ షరీఫ్ ఆలీ తెలిపారు.

స్కిప్పింగ్ పోటీలకు గిరిజన విద్యార్థి



సర్విన‌స్‌బాబుదొరను అభినందిస్తున్న ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: మండలంలోని బందపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న కోసు సర్విన‌స్‌బాబుదొర జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. భీమవరంలో గత నెల 25, 26 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి రోప్ స్కిపింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చడంతో రజత పతకాన్ని సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైయ్యాడు. ఈ నెల 17 నుంచి 19 వరకు న్యూఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో ఏపీ తరపున పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా అతనిని ఐటీడీఏ పీవో సూరజ్ గనోర్, డీడీ సీహెచ్.శ్రీనివాస్‌రావు, పీడీ తిరుపతిరావు తదితరులు అభినందించారు.

క్లుప్తంగా

పీహెచ్‌సీ వైద్యాధికారిగా హరికృష్ణ



మారేడుమిల్లి: మారేడుమిల్లి పీహెచ్‌సీకి రెగ్యులర్ వైద్యాధికారిగా డాక్టర్ యలమంద హరికృష్ణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయవాడ నుంచి ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు సీతపల్లికి చెందిన డాక్టర్ రాధిక డిప్యూటేషన్ మీద ఇక్కడ పనిచేశారు. అనంతరం ఆమె యథాస్థానానికి తిరిగి వెళ్లారు. డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో నందిగామ పీహెచ్‌సీలో ఆరు నెలలు పాటు రోగులకు సేవలందించినట్టు చెప్పారు. గిరిజన ప్రాంతంలో పనిచేయడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. సకాలంలో అందుబాటులో ఉంటూ రోగులకు సేవలు అందిస్తానన్నారు.

మహిళా రైతులకు సత్కారం



మహిళ రైతును సన్మానిస్తున్న సర్పంచ్ లలిత

చింతపల్లి: బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహిళా కిసాన్ దివస్‌ను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లలిత మాట్లాడుతూ గిరిజన మహిళలు వ్యవసాయ రంగంలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ మహిళా రైతులను సన్మానించారు. సేంద్రియ పద్ధతిలో అల్లం, పసుపు, తీగదుంపలు, వరి, వలిసెల సాగుపై అవగాహన కల్పించారు. గృహ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త దివ్యసుధ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన



ప్లకార్డులతో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ సిబ్బంది

అరకులోయ రూరల్: చినలబుడు పంచాయతీ మాలిసింగవరం ప్రభుత్వ పాఠశాల, మంజగుడ గ్రామాల్లో అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, యూనిసెఫ్ యూనిట్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చినలబుడు పంచాయతీ పరిధిలోని మంజగుడ, హట్టగుడ, మాలిసింగవరం తదితర గ్రామాల్లో దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. పుష్పరాజు, సుందరిరాణి, సుజాత, ప్రసాద్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అనిల్

మారేడుమిల్లి : దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని మారేడుమిల్లిలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు అనిల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత కలాం అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రమణ రెడ్డి, విహార్, విలియమ్స్, సన్నీ, బాలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌గొండే మహా సభలకు ఆదివాసీ నాయకులు



నెహ్రూని సన్మానిస్తున్న నిర్వాహకులు

ఎటపాక: కర్ణాటక రాష్ట్రం బీదర్‌లో మూడు రోజుల పాటు జరుగుతున్న అఖిల భారత రాజ్ గోండ్ మహాసభలకు అల్లూరి జిల్లా ఆదివాసీలు హాజరయ్యారు. సభలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమన్వయకర్త మడివి నెహ్రూ నేతృత్వంలో ఆంధ్రా, తెలంగాణ ఆదివాసీ బృందం పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ఉన్నతిని సభలో వినిపించారు. ఆదివాసీల సంస్కృతికి కాపాడాలని కోరారు. గోండ్వానా గణతంత్ర పార్టీ నేత ఉమ్మల దుర్గారెడ్డి, భద్రాద్రి ఏపీఎస్పీ నాయకులు పాయం రాజేష్, గౌటుల్ గొండ్వానా అధ్యయన కేంద్రం సూరకుంట, చింతూరు ప్రతినిధులు గోరం రాఘవ, మడకం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పొంగిన వాగులు, గెడ్డలు



ఉధృతంగా ప్రవహిస్తున్న రాయిగెడ్డ రోడ్డులోని మత్స్యగెడ్డ



అనంతగిరి ఘాట్‌లో రోడ్డుపై వరదనీటి ప్రవాహం



ఇందుకూరుపేట- ఎం.రావిలంక మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న ఈనుకొండ వాగు

- జిల్లాలో తగ్గుముఖం పట్టని వర్షాలు
- జలాశయాల్లోకి భారీగా వరదనీరు
- గేట్లు ఎత్తివేసి దిగువ ప్రాంతాలకు విడుదల

సాక్షి,పాడేరు: అల్పపీడనం కారణంగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు కొనసాగుతున్నాయి. రోజూ కురుస్తుండటంతో జనజీవనానికి అంతరాయం ఏర్పడుతోంది. అనంతగిరి–అరకులోయ ఘాట్‌లో ఎక్కడికక్కడ కొండల నుంచి వరద నీరు రోడ్డుపైకి వచ్చేస్తుండటంతో వాహనచోదకుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పాడేరు, లంబసింగి. రొంపుల, కొయ్యూరు, దారకొండ, సీలేరు, మారేడుమిల్లి, డొంకరాయి, మోతుగూడెం ఘాట్ రోడ్లలో ఇదే పరిస్థితి నెలకొంది. గెడ్డలు, వాగుల్లో వరద ఉధృతి నెలకొంది. ముంపు మండలాలు దేవీపట్నం, ఎటపాక, చింతూరు, వీఆర్‌పురం మండలాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో యంత్రాంగాన్ని కలెక్టర్ సుమిత్‌కుమార్ అప్రమత్తం చేశారు.

జిల్లాలో 339.4 ఎంఎం వర్షపాతం నమోదు

జిల్లా వ్యాప్తంగా శనివారం కురిసిన వర్షానికి 339.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దేవీపట్నంలో అత్యధికంగా 72.4 ఎంఎం, జి.మాడుగులలో అత్యల్పంగా 1.8 ఎంఎం వర్షపాతం నమోదనట్టు కలెక్టరేట్ అధికారవర్గాలు తెలిపాయి. కూనవరంలో 40.4, చింతూరులో 30.4, గంగవరంలో 30.6, అనంతగిరిలో 30.6, అడ్డతీగలలో 22.2, వీఆర్‌పురంలో 20.8, అరకులోయలో 13.8, రంపచోడవరంలో 10.2, ఎటపాకలో 9.2, మారేడుమిల్లిలో 8.4, కొయ్యూరులో 7.8, పెదబయలులో 6.4, వై.రామవరంలో 6.2, హుకుంపేటలో 5.2, ముంచంగిపుట్టులో 4.2, డుంబ్రిగుడలో 2.4, పాడేరులో 2.6, చింతపల్లి 2.2, గూడెంకొత్తవీధిలో 1.4 ఎంఎం వర్షపాతం నమోదు అయింది.

డుంబ్రిగుడ: మండలంలోని చాపరాయి, సంపంగిగెడ్డ, లోగేలి గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి.

రాజవొమ్మంగి : జడ్డంగిలోని మడేరు ఆనకట్ట పొర్లుకట్టు పై నుంచి వరదనీరు పొంగి ప్రవహించింది. వట్టిగెడ్డ రిజర్వాయర్ పొర్లు గట్టుపై నుంచి వరదనీరు పరవళ్లు తొక్కుతోంది. మారుమూల గిరిజన గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

దేవీపట్నం: ఈనుకొండవాగు ఉధృతికి ఇందుకూరుపేట, ఎం.రావిలంక గ్రామాల మధ్య, ఇందుకూరు, లోతుపాలెం గ్రామాల మధ్య కాజ్‌వేలపై రాకపోకలు నిలిచిపోయాయి. ఇందుకూరుపేట– గోకవరం ఆర్‌అండ్‌బీ రహదారిలో ఫజుల్లాబాదు వద్ద చప్టాపై నుంచి వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. దేవీపట్నం ఎస్‌ఐ నాగార్జున సిబ్బందితో కలసి వాగుల వద్ద పరిస్థితిని పరిశీలించారు. పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.

అడ్డతీగల: మద్దిగెడ్డ జలాశయం నుంచి వరదనీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 188 మీటర్లు కాగా 187.20 మీటర్ల వద్ద నీటిమట్టం నిలకడగా ఉండేలా రెండు, మూడు గేట్ల నుంచి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శుక్రవారం రాత్రి మూడవ గేటును ఎత్తేందుకు మోటారు పనిచేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. మాన్యువల్ విధానంలో సిబ్బంది గేటు ఎత్తి వరదనీటిని ఎట్టకేలకు విడుదల చేశారు.


గంగవరం: భారీ వర్షాలకు మండలంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. సూరంపాలెం జలాశయంలో భారీగా వరదనీరు చేరుతోంది. జలాశయ సాధారణ నీటిమట్టం 105 మీటర్లు కాగా, అంతకు మించి నీరు చేరడంతో శుక్రవారం రాత్రి రెండు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



సూరంపాలెం జలాశయం నుంచి విడుదలవుతున్న వరదనీరు



ఉధృతంగా ప్రవహిస్తున్న చాపరాయి గెడ్డ



మద్దిగెడ్డ జలాశయం నుంచి విడుదలవుతున్న నీరు

మూడు రాజధానులతోనే అభివృద్ధి సాధ్యం



వికేంద్రీకరణకు మద్దతుగా ముంచంగిపుట్టు వారపు సంతలో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ముంచంగిపుట్టు: మూడు రాజధానులతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో వికేంద్రీకరణకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలని, ఉత్తరాంధ్ర ఉజ్వల భవిష్యత్తే ధ్యేయం అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ విశాఖను పరిపాలన రాజధాని కోసం పార్టీలకతీతంగా మద్దతు తెలియజేయాలని కోరారు. ఆంధ్ర రాష్ట్రానికి గతంలో వచ్చిన విభజన ఇబ్బందులు లేకుండా పరిపాలన వికేంద్రీకరణకు అందరూ మద్దతు ప్రకటించాలని ఆమె పిలుపునిచ్చారు. హుకుంపేట జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, బాబుశాల ఎంపీటీసీ సభ్యురాలు పార్వతమ్మ, నాయకులు జగబందు, రామ్మూర్తి, తిరుపతిరావు, కొండలరావు, సురేష్, పులిరాజు, సన్యాసిరావు, జగన్నాథం, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ గర్జనకు తరలివెళ్లిన నాయకులు

కొయ్యూరు: విశాఖ గర్జన కార్యక్రమానికి మండలం నుంచి పార్టీలకతీతంగా అనేక మంది తరలివెళ్లారు. హోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బైకులు, కారులు, ఇతరత్రా వాహనాలపై పయనమయ్యారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బాబులు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సర్పంచ్‌లతో పాటు అభిమానులు తదితరులు వెళ్లారు. వారు విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమానికి వేలాది సంఖ్యలో ప్రజలు వచ్చారని, విశాఖను రాజధానిగా చేయాలన్న ఆకాంక్ష అందరిలోను ఉందని స్పష్టం చేశారు.

భూ సమస్యలుంటే పరిష్కరిస్తాం

- సబ్ కలెక్టర్ శుభం బన్సల్



సర్వేను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శుభం బన్సల్

రంపచోడవరం: భూసర్వే పరంగా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. మండలంలోని పెదపాడు గ్రామంలో శనివారం జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం భూసర్వేను ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పెదపాడు, ధారగూడెం, గిన్నెపల్లి గ్రామాల్లో సర్వేకు సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్‌ఏలతో బృందాలు ఏర్పాటుచేసినట్టు చెప్పారు. వీటి ద్వారా గ్రామాల్లోని అన్ని భూములకు సర్వే నిర్వహిస్తామని చెప్పారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్‌స్పెక్టర్ కె.దేవేంద్రుడు, తహసీల్దార్ ఎన్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ నిబంధనలు పాటించాలి



కర్రిముఖిపుట్టులో విచారణ నిర్వహిస్తున్న ఈవోపీఆర్డీవో చిన్నాన్న

ముంచంగిపుట్టు: పంచాయతీలో సర్పంచులకు కల్పించిన అధికారాలను పటిష్టంగా అమలు చేస్తామని ఈవోపీఆర్‌డీ వి.చిన్నాన్న అన్నారు. కరిముఖిపుట్టు పంచాయతీ కేంద్రంలో గతంలో జరిగిన గ్రామ సభలో సర్పంచ్ పుల్‌మొత్తి భర్త అర్జున్ సభను నిర్వహించినట్టు అందిన ఫిర్యాదుపై డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శనివారం ఈవోపీఆర్‌డీవో చిన్నాన్న ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు పార్టీల నేతలు, గ్రామస్తుల సమక్షంలో విచారణ నిర్వహించారు. ఈవోపీఆర్‌డీవో చిన్నాన్న మాట్లాడుతూ గ్రామసభ నియమాలు తప్పక పాటించాలని, సర్పంచ్‌ల భర్తలు, బంధువులు సభ, సమావేశాల్లో సర్పంచ్‌లుగా వ్యవహరించడానికి వీలులేదని, కర్రిముఖిపుట్టులో జరిగిన సంఘటన భవిష్యత్తులో పునరావృతం కాకుండా 23 పంచాయతీల కార్యదర్శులకు మెమో జారీ చేస్తామని, విచారణ నివేదికను డివిజనల్ పంచాయతీ అధికారికి అందజేయనున్నట్టు తెలిపారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం



మాట్లాడుతున్న ఇన్‌చార్జి పీవో అభిషేక్, చిత్రంలో డీఎంహెచ్‌వో సుజాత తదితరులు



చింతూరులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో రామశేషు



అరకులో చేతులు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు

హుకుంపేట: చేతుల పరిశుభ్రత వల్ల ఆరోగ్యం సాధ్యమని పాడేరు ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో అభిషేక్ సూచించారు. శనివారం స్థానిక కస్తూర్బా విద్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ, కేర్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. డీఎంహెచ్‌వో బి.సుజాత, డీటీసీవో టీ.విశ్వేశ్వరనాయుడు, డిప్యూటీ డీఎం రవికుమార్, పీవోడీటీటీ భారతి, ఏటీడబ్ల్యూవో రజిని, ఎంపీడీవో వెంకటరమణ, ఏంఈవో రామచంద్రరావు, సీడీపీవో బాలచంద్రమణి దేవి, కేజీబీవీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

చింతూరు: ప్రతిఒక్కరూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చింతూరు ఐటీడీఏ పీవో రామశేషు సూచించారు. ఎఫికోర్, యూనిసెఫ్ ఆధ్వర్యంలో శనివారం చింతూరులో నిర్వహించిన గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేతుల పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఎఫికోర్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: కొత్తభల్లుగుడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హార్ట్ ఆఫ్ జీసెస్ క్రైస్ట్ మినిస్ట్రీస్ అండ్ వెల్ఫేర్ సంస్థ వ్యవస్థాపకుడు బారికి మాణిక్యం ఆధ్వర్యంలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ్యమన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత అవసరమన్నారు. హెచ్ఎం కె.సుబ్బారావు, సంస్థ ప్రతినిధి జ్ఞానమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి:జీనబాబు పంచాయతీలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో మాస్సీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటేష్ మాట్లాడుతూ పరిసరాలతో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.సంపత్ తదితరులున్నారు.

కొయ్యూరు: వెలుగు కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాస్, గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ సతీష్ ప్రతీ ఒక్కరు భోజనానికి ముందు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. గాంధీ తదితరులున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



చక్రాలు ఊడిపోవడంతో నిలిచిన ఆర్టీసీ బస్సు

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి శివారు ఉమర్ అలిషా ప్రార్థన మందిరం సమీపంలో శనివారం రాత్రి ఏలేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక ఎడమవైపు ఉన్న చక్రాలు ఒకేసారి ఊడి పడ్డాయి. డ్రైవర్ రణదీప్ చాకచక్యంగా బస్సును ఆపడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రాత్రి 8 గంటలకు నర్సీపట్నం నుంచి రాజవొమ్మంగి వచ్చే ఈ బస్ రాజవొమ్మంగిలో ప్రయాణికులను ఎక్కించుకొని బయలుదేరిన కాసేపటికే ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో బస్‌లో డ్రైవర్ రణదీప్, కండక్టర్ రాజేంద్రతో పాటు ముగ్గురు ప్రయాణికులు మాత్రమే ఉన్నారు. ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. వారు వెనక్కి వెళ్లిపోయారు. చక్రాలు ఊడి పొలాల్లోకి పోయాయి.

గ్రామ వలంటీర్‌కు పరామర్శ



పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అరకులోయ రూరల్: డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ గేదలబంద గ్రామనికి చెందిన గ్రామ వలంటీర్ శెట్టి సాయిబాబా ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అరకులోయ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాయిబాబాను పరామర్శించారు. మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు శాంతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురు, నాయకులు రఘునాథ్, మల్లేష్‌నాయక్, ఆకాష్, సుధాకర్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం



పాఠశాల వెనుక నుంచి రోడ్డు నిర్మాణ స్థలాన్ని బాగు చేస్తున్న గ్రామస్తులు

అడ్డతీగల: సరంపేటలోని మండల పరిషత్ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి శనివారం మార్గం సుగమమైంది. పాఠశాలకు సంబంధించిన రోడ్డు సమస్యను పరిష్కరించినట్టు ఎంఈవో వై.మల్లేశ్వరరావు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల మధ్యలో ఉన్న రోడ్డు విషయంపై వివాదం జరిగిందన్నారు. అయితే సమస్య పరిష్కరించేందుకు గ్రామానికి చెందిన మొసరి లోవరాజు అనే మహిళ తన స్థలంలో కొంత భాగాన్ని రోడ్డు నిర్మాణం కోసం అందించారని, దీనిపై లిఖితపూర్వకంగా హామీ పత్రాన్ని అధికారులు సమర్పించారని తెలిపారు. దీంతో గ్రామస్తులు ఆ స్థలాన్ని వీధి రోడ్డు నిర్మాణానికి అనువుగా బాగుచేసుకున్నట్టు చెప్పారు. పాఠశాలకు నాడు–నేడు ద్వారా మంజూరైన నిధులతో ప్రహరీతో పాటు పలు పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. చిన్నారులను పాఠశాలకు పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరామని, వారు అంగీకరించారన్నారు. గత రెండు రోజులుగా పాఠశాలలో అపరిశుభ్రత సమస్య పరిష్కరించే వరకూ విద్యార్థులను బడికి పంపించమని తల్లిదండ్రులు ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం నుంచి యథావిధిగా పాఠశాల తెరుచుకుంటుందని ఎంఈవో మల్లేశ్వరరావు చెప్పారు.

ఘనంగా బిషప్‌డే వేడుకలు



బిషప్ కటాక్షమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బిషప్ రాజు, అబ్రహాం

ఎటపాక: నల్లకుంట గ్రామ పంచాయతీ రాఘవాపురంలో బిషప్‌డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గుడ్‌సమారిటన్ ఎవాంజిలికల్ చర్చి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్‌పాల్‌రాజ్, బిషప్ కటాక్షమ్మ చిత్రపటాలకు పూలమాల లు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు ఏపీసీసీ కౌన్సిల్ అధ్యక్షుడు బిషప్ బిడి రాజు వాక్యోపదేశం చేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంస్థ అభివృద్ధికి వ్యవస్థాపకులు చేసిన కృషిని పలువురు గుర్తుచేశారు. క్రైస్తవ గీతాలను ఆలపించారు. జీఎస్ఈఎల్‌సీ కార్యనిర్వహణ అధికారి కె.అబ్రహాం, అధ్యక్షులు జాన్సన్, రెవరెండ్ పాస్టర్లు రాధమంజరి, పాల్‌సుధాకర్, ఆశీర్వాదం, కరుణాకర్, రమేష్, జాన్‌పున్నయ్య, ఇర్మయ్య, కె పాల్‌రాజ్, డాక్టర్ అలీన తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు న్యాయం చేయాలి

ఎటపాక: రంపచోడవరం ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీ ఉన్న పోస్టులను అర్హులైన ఆదివాసీలతో భర్తీ చేసి, న్యాయం చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో గ్రేడ్ 2 హెచ్ఎంల పోస్టులు గిరిజనేతరులకు కట్టబెట్టవద్దన్నారు.రాజు, అనిల్, నాగేశ్వరరావు తదితరులున్నారు.

గిరిజన టీచర్లతోనే భర్తీ చేయాలి

డుంబ్రిగుడ: రంపచోడవరం ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన ఉపాధ్యాయుల పదోన్నతులను గిరిజన ఉపాధ్యాయులతోనే భర్తీ చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరావు ఆధ్వర్యంలో యూటీఎఫ్ నాయకులు శుక్రవారం కలెక్టర్ సుమిత్ కుమార్‌కు స్పందన కార్యక్రమం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు

సమస్యల పరిష్కారంపై హర్షం

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో భాషా వలంటీర్ల రాష్ట్ర అధ్యక్షుడు చంద్రయ్య మాట్లాడుతూ పోరాటాల ఫలితంగానే భాషా వలంటీర్ల సమస్య పరిష్కారమైందన్నారు. యంత్రాంగం స్పందించి సమస్య పరిష్కరించడం హర్షణీయమన్నారు. భాషా వలంటీర్లతో గిరిజన విద్యాభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ త్రినాథ్, భాషా వలంటీర్ల సంఘం ప్రతినిధులు కొండయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

18న దూసరపాములో ‘గడప గడపకు’

రాజవొమ్మంగి: దూసరపాము పంచాయతీ సుబ్బంపాడు, యర్రంపాడు, దూసరపాము గ్రామాల్లో 18న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ తెలిపారు. రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారన్నారు.

త్వరలో బ్రిడ్జి పనులు ప్రారంభం



స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ శ్రీదేవి

రంపచోడవరం: రంపచోడవరం– బందమామిడి మధ్య రంప కాలువపై త్వరలో రోప్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎంపీపీ బందం శ్రీదేవి చెప్పారు. బందమామిడి గ్రామస్తులతో కలిసి శనివారం బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం కోసం ఐటీడీఏ అధికారులు దృష్టికి తీసుకెళామన్నారు. రూ. 40 లక్షలు నిధులు మంజూరు చేశారని త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. దీనిపై ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లుదొర, వార్డు సభ్యుడు రామలక్ష్మి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. బ్రిడ్జి నిర్మాణం అవశ్యకతను ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లామన్నారు.త్వరలో పనులకు శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఎంపీటీసీ సభ్యుడు వంశీ తదితరులు న్నారు.

నేటి సమావేశం వాయిదా

అరకులోయ రూరల్: మూడు రాజధానుల ఏర్పాటుపై మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న అఖిలపక్షం నేతలతో సమావేశం వాయిదా వేసినట్టు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

అంగన్‌వాడీ టీచర్ మృతికి సంతాపం

గంగవరం: ఆముదాలబంద పంచాయతీ రాజంపాలెం అంగన్‌వాడీ టీచర్ కోటకూరి అప్పలరాజు(50) అనారోగ్యంతో మృతి చెందారు. సిబ్బంది తదితరులు సంతాపం తెలిపారు.